THE EDUCATION STATE

EARLY CHILDHOOD

# ట్రాన్సిషన్: స్కూల్‌కి ఒక సానుకూల ప్రారంభం

## కుటుంబాలకి సమాచార పత్రం

**స్కూళ్లు ప్రారంభం కావడం సవాలుగానూ, ఉత్తేజంగానూ ఉంటుంది. స్కూలుకి ఒక సానుకూల ప్రారంభం కలిగి ఉండడానికి మీ పిల్లవాడి తొలి బాల్యపు సర్వీస్ మీ పిల్లవాడికి ఎలా మద్దతిస్తుందో ఈ సమాచార పత్రం వివరిస్తుంది.**

మీ పిల్లవాడు ఇప్పటికే ఎన్నో ట్రాన్సిషన్‌లను దాటి ఉన్నాడు, అవి:

- ఒకయాక్టివిటీ లేదా రొటీన్ నుండి మరొకదానికి మారడం
- ఆటలకి లేదా సెలవులకు వెళ్లడం
- బాల్య సంరక్షణ లేదా కిండర్‌గార్టెన్‌ను ప్రారంభించడం

ఈ అనుభవాలు మీ పిల్లవాడు కొత్త స్థలాలకు, విషయాలకు ఎలా ప్రతిస్పందిస్తాడు మరియు వారికి ఏ మద్దతు అవసరం అనేదాని గురించి మీకు ఒక అభిప్రాయాన్ని ఇస్తుంది.

### స్కూల్‌కి ఒక సానుకూల ప్రారంభం ఎందుకు ముఖ్యమైంది?

స్కూల్‌కి ఒక సానుకూల ప్రారంభం మీ పిల్లవాడికి ఇలా సహాయపడుతుంది:

- మెరుగైన అభ్యాసం మరియు ఆరోగ్యకరమైన ఫలితాలను సాధించడానికి
- వారి అభ్యాసం మరియు అభివృద్ధికి ఆటంకాలను నివారిచడానికి
- భద్రంగా, ఆత్మవిశ్వాసంతో మరియు అనుసంధామై ఉండటానికి.

### స్కూల్‌లో మీ పిల్లవాడిని నమోదు చేయడం

పిల్లలు స్కూలుకి రావడానికి ముందే ఏడాదిలోని మే నెలలో చాలా స్కూళ్లు నమోదు చేసుకోవడం ప్రారంభిస్తాయి. నమోదు చేయడం అనేది స్కూలు గురించి తెలుసుకోవడానికి మరియు స్కూల్‌కు ట్రాన్సిషన్ కార్యకలాపాలలో భాగస్వామ్యులు కావడానికిమీకు మరిన్ని అవకాశాలను కల్పిస్తుంది. ఏడాది ముగింపుకు ముందే ప్రారంభమయ్యే ఈ కార్యకలాపాలు పిల్లల ట్రాన్సిషన్‌కి ఉత్తమంగా ఉంటాయి మరియు స్కూల్ ప్రారంభంలోని తొలి రోజుల్లోనూ కొనసాగుతాయి.

### స్కూలు కార్యక్రమాలు మరియు కార్యకలాపాలకు ట్రాన్సిషన్

స్కూల్ కార్యకలాపాలకు ట్రాన్సిషన్ అనేది మీకు, మీ పిల్లవాడికి ఇలా సహాయపడుతుంది:

- స్కూలు అంటే ఎలా ఉంటుందో అర్థమవుతుంది
- ఇతర పిల్లలు మరియు కుటుంబాలతో స్నేహం చేయడం.

### ట్రాన్సిషన్ లెర్నింగ్ మరియు డెవలప్‌మెంట్ స్టేట్‌మెంట్

మీ పిల్లవాడి తొలి బాల్యపు ఉపాధ్యాయుడు ట్రాన్సిషన్ లెర్నింగ్ మరియు డెవలప్‌మెంట్ స్టేట్‌మెంట్ (ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌గా ప్రసిద్ధి)ను రాస్తారు. మీ పిల్లవాడి గురించి తెలుసుకోవడానికి మరియు వారు అభ్యాసం కోసం ప్రణాళిక చేయడానికి మీ పిల్లవాడి స్కూలుకు సన్నాహక ఉపాధ్యాయునికి ఈ సమాచారం సహాయపడుతుంది. ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌లో ఇవి ఇమిడి ఉంటాయి:

- మీ పిల్లవాడి పేరు, పుట్టిన తేదీ మరియు ఫోటో
- మీ పేరు మరియు సంప్రదింపు వివరాలు
- తొలి బాల్యపు సేవ తాలుకూ పేరు మరియు సంప్రదింపు వివరాలు మరియు, మీ పిల్లవాడికి మద్దతిచ్చే ఎవరైనా ఇతర తొలి బాల్యపు వృత్తి నిపుణులు
- మీ పిల్లవాడి ఆసక్తులు, నైపుణ్యాలు మరియు సామర్థ్యాల గురించి సమాచారం
- మీ పిల్లవాడికి ఉత్తమమైన బోధనా వ్యూహాలు

మీ పిల్లవాడు అవుట్‌సైడ్ స్కూల్ అవర్స్ కేర్ (OSHC)కి వెళుతుంటే, ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌ను OSHCతోనూ పంచుకోవడం జరుగుతుంది.

మీకు మీ పిల్లవాడి సంపూర్ణమైన ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరుగుతుంది. మీ పిల్లవాడి అభ్యాసం గురించి అర్థం చేసుకోవడానికి, మద్దతివ్వడానికి మరియు చర్చించడానికి ఇది మీకు సహాయపడుతుంది.

మీ పిల్లవాడి ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్ ఇలా సహాయపడుతుంది:

- మీ పిల్లవాడి ఆసక్తుల కోసం ప్రణాళిక రూపొందిస్తుంది
- మీ పిల్లవాడి తొలి బాల్యపు సేవ నుంచి స్కూలుకి తేలికగా మారడానికి దోహదపడుతుంది.

సాధారణంగా ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌లు టర్మ్ 4లో రాస్తారు. అయినప్పటికీ, మీ పిల్లవాడి ఎదుగుదలలో ఆలస్యం, వైకల్యం ఉంటే ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌ను తొందరగానే జూన్ లేదా జూలైలో రాస్తారు. మీ పిల్లవాడి అవసరాలకు ఏదైనా అదనపు సహాయం కోసం ప్రణాళిక ప్రారంభించడానికి ఇది మీకు, స్కూలుకి సహాయపడుతుంది.

VICTORIA State Government | Education and Training

మీరు నింపడానిక ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌లో ఒక విభాగం ఉంటుంది. ఎందుకంటే మీ పిల్లవాడి గురించి మీకు ఎక్కువ తెలిసినందున మీ అధరువు చాలా విలువైనది. మీ, మీ పిల్లవాడి కోసం స్కూలుకి ఒక సానుకూల ప్రారంభానికి స్కూల్ ప్రణాళిక చేయడానికి ఇది సహాయపడుతుంది.

మీలాంటి పెద్దవారు లేదా వారి తొలి బాల్యపు ఉపాధ్యాయుడి సహాయంతో మీ పిల్లవాడు నింపడానికి కూడా ఒక విభాగం ఉంది. ఇందులో ఇవి ఇమిడి ఉన్నాయి:

- డ్రాయింగ్
- స్కూలు గురించి మీ పిల్లవాడి ఉత్సుకత ఏమిటి
- స్కూలుకి రావడం గురించి వారేమి అనుకుంటున్నారు.

## సమాచారం ఎలా పంచబడుతుంది

Insight Assessment Platformను ఉపయోగించి ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌లను ఆన్‌లైన్‌లో పంచడం, నిల్వచేయడం జరుగుతుంది. ఆస్ట్రేలియాలో Insight Assessment Platformలో సమాచారం సురక్షితంగా భద్రపరుస్తారు.

అన్ని విక్టోరియన్ ప్రభుత్వ స్కూళ్లు (మరియు కొన్ని కాథలిక్ మరియు ఇండిపెండెంట్ స్కూళ్లు) Insight Assessment Platformను ఉపయోగించి ప్రతి పిల్లవాడి అభ్యాసం మరియు అభివృద్ధిని నమోదు చేస్తాయి. ఒకవేళ మీ పిల్లవాడి స్కూలు Insight Assessment Platformను ఉపయోగించకపోతే, వారికి ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్ పేపర్ లేదా ఎలక్ట్రానిక్ నకలు ఇవ్వడం జరుగుతుంది.

కొన్నిసార్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వెలుపలి సర్వీస్ ప్రొవైడర్స్‌ను ఉపయోగించుకుంటుంది. డిపార్ట్‌మెంట్ కోసం పని చేసే సర్వీస్ ప్రొవైడర్స్ తప్పనిసరిగా సురక్షితమైన సమాచార చర్యలను ఉపయోగించాలి. డిపార్ట్‌మెంట్ **సమాచార గోప్యతా విధానంతో** Insight Assessment Platform అనుగుణంగా ఉంటుంది www.education.vic.gov.au/Pages/privacypolicy.

పర్యవేక్షణ మరియు పరిశోధనకి ట్రాన్సిషన్ స్టేట్‌మెంట్‌ల సమాచారాన్ని డిపార్ట్‌మెంట్ ఉపయోగించుకోవచ్చును. ఈ సమాచారం సంఖ్యలు మరియు గ్రాఫ్‌ల రూపంలో ఉండి, పిల్లవాడి పేరు కలిగి **ఉండదు**.

Insight Assessment Platform గురించి మరింత సమాచారం కోసం, డిపార్ట్‌మెంట్‌ను ఇక్కడ సంప్రదించండి psts@edumail.vic.gov.au.

కొన్నిసార్లు విక్టోరియన్ ఎడ్యుకేషన్ అండ్ కేర్ ప్రొఫెషనల్స్ మీ పిల్లవాడి ఆరోగ్యం లేదా భద్రతను రక్షించడానికి ఈ సమాచారాన్ని పంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. మీ పిల్లవాడు మరియు కుటుంబం గురించిన సమాచారాన్ని మీ తొలి బాల్యపు విద్యా సర్వీస్ తన విధ్యుక్త ధర్మం, వివక్షా వ్యతిరేకత, సాంక్రమిక ఆరోగ్యం, భద్రత మరియు బాలుడి ఆరోగ్యం, భద్రతా బాధ్యతలో భాగంగా పంచుకోవాల్సిన అవసరం ఉంటుంది. మరింత సమాచారం కోసం, సందర్శించండి https://www.vic.gov.au/information-sharing-schemes-and-the-maram-framework.

## మరింత సమాచారం కోసం

దయచేసి సందర్శించండి www.education.vic.gov.au/transitiontoschool.

Www.education.vic.gov.au/transitiontoschool లో ఈ డాక్యుమెంట్ వివిధ భాషలలో లభ్యమవుతుంది.